# రండి మనమందరం టిబి కి వ్యతిరేకంగా పోరాడుదాం

- భారతదేశంలో, ప్రపంచవ్యాప్తంగా కొన్ని మిలియన్లమంది టిబి బారిన పడుతూ మరణిస్తున్నారు.
- టిబి తో బాధపడుతున్న ఒక వ్యక్తి తన ముఖాన్ని దాచుకోకుండ దగ్గినా లేక తుమ్మినా, ఎక్కడపడితే అక్కడ ఉమ్మి వేసినా టిబి వ్యాధి వ్యాపిస్తుంది.
- టిబి ని కలుగచేసే బ్యాక్టీరియా గాలి ద్వారా వ్యాపిస్తుంది. ఈ గాలిని పీల్చే ఇతర వ్యక్తికి టిబి ని సంక్రమింప చేస్తుంది.



  - దగ్గు (3 వారాల కంటే ఎక్కువ)
  - దగ్గినపుడు గళ్ళతో పాటు రక్తం పడటం
  - ఛాతిలో నొప్పి
  - బరువు తగ్గడం
  - జ్వరం
  - రాత్రి పూట చెమట పట్టడం
  - ఆకలి లేకపోవడం

- పైన పేర్కొన్న ఏ లక్షణాలైన మూడు వారాల కంటే ఎక్కువగా వున్నట్లైతే, ఆమె / అతడు దగ్గరలోని ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, గళ్ళ పరీక్ష చేయించుకోవాలి.
- టిబి వ్యాధిని మందులతో పూర్తిగా నయం చేయవచ్చు.
- అన్ని ఆరోగ్య కేంద్రాలలో DOTS చికిత్స ఉచితంగా లభ్యమవుతుంది.
- టిబి వున్న వ్యక్తి కనీసం 6 నెలల పాటు క్రమం తప్పకుండా మందులు తీసుకోవాలి. కొన్ని సందర్భాలలో ఈ మందులు ఒక సంవత్సరం వరకు వాడాలి. డాక్టరు సూచనల మేరకు మాత్రమే ఈ మందుల వాడకాన్ని నిలిపి వేయవచ్చు.
- HIV (హెచ్ ఐ వి) వున్న వారికి టిబి వచ్చే అవకాశాలు చాలా ఎక్కువ. HIV (హెచ్ ఐ వి) వలన వ్యాధి నిరోధక శక్తి బలహీనపడటంతో బ్యాక్టీరియా పెరిగి వృద్ధి చెందుతాయి. ఆ వ్యక్తి టిబి వలన తొందరగా మరణిస్తాడు.

**గుర్తుంచుకోవలసిన అంశాలు:**

- మూడు వారాల కంటే ఎక్కువగా దగ్గు వున్నట్లయితే డాక్టరును తప్పక సంప్రదించండి.
- క్రమం తప్పకుండా నిర్దేశించినంత కాలం పాటు అన్ని మందులను తీసుకోవడం వలన టిబి వ్యాధిని నయం చేయవచ్చు.
- తుమ్మినప్పుడు లేదా దగ్గినప్పుడు చేతిగుడ్డను ఉపయోగించాలి.
- ఎక్కడ పడితే అక్కడ ఉమ్మి వేయకూడదు.
- మీ డాక్టరు సూచించకముందే మందులను వాడటం నిలిపి వేయకూడదు.
- టిబి పేషెంట్లను అంటరానివారిగా చూడవద్దు.

**ఈ వివరాలు డాక్టరు సూచనలకు బదులుగా వాడకూడదు. ఈ వివరాలు టిబి వ్యాధిని గురించి అర్థం చేసుకోవడానికి మాత్రమే ఇవ్వబడినవి. మీ ఆరోగ్య పరిస్థితి గురించి ఎల్లప్పడూ డాక్టరును సంప్రదించండి.**

శ్రీ బాలవినాయగర్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్, పలమనేరు. ఫోన్: 251362